# వాస్తవం డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 25.08.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## రాష్ట్రానికి అవమానం

**గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. నన్ను అడ్డుకోవడమేంటి?**

**లండన్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. అమెరికాకు నిరాకరణా?**

**విదేశీ పెట్టుబడులు గుజరాత్‌కు రాకుండా తెలంగాణకు వెళతాయనే నా అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించారు**

**ఇది రాజకీయ వివక్ష, చిన్నచూపు**

**మోదీపై ధ్వజమెత్తిన సీఎం రేవంత్**




9లో..

# కొండాకు పొమ్మనే.. పొగ

## మంత్రి పదవిపై వేటు ఖాయమే?

**క్రమశిక్షణ కమిటీ నిర్ణయం అన్న సీఎం**

**సీఎం కనుసన్నల్లోనే క్రమశిక్షణ కమిటీ అనే ఆరోపణలు**

**క్రమశిక్షణ కమిటీ నివేదిక సిద్ధం**

**ఉద్వాసన చెప్పాలనే క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్**

**అధిష్ఠానం చేతిలో కొండా సురేఖ భవితవ్యం**

**అధిష్ఠాన నిర్ణయం ఏంటో?**





### మంత్రికి తెలియకుండా అటవీశాఖలో డిప్యూటేషన్ల రద్దు

**రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ మంత్రి కొండా సురేఖకు చెక్ పెట్టింది. ఆమెకు తెలియకుండానే పలువురు ఐఎఫ్ఎస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారుల డిప్యూటేషన్లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రిపై కొండా సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు కొన్ని రోజులుగా రాజకీ యాల్లో చర్చాంశనీయంగా మారాయి. కొండా సురేఖ శాఖల్లో ముఖ్యమైన అటవీ శాఖలో డిప్యూటేషన్ల రద్దు సంచల నంగా మారింది.డిప్యూటేషన్‌పై ఉన్న అధికా రులను పీసీసీఎఫ్ కార్యాల యంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అది కూడా ఆమెకు తెలియకుండానే ఉత్తర్వులు వెలువ డడంతో ఆమెకు  పొగబెడు తున్నారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

**వాస్తవం:హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖను పార్టీనుంచి గెంటివేసే రాజకీ యానికి దాదాపు రంగం సిద్ధం అయినట్లే ఉంది.విదేశీ పర్యటన ముగించుకుని తిరిగొచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన పత్రికా సమావే శంలో మంత్రి కొండా సురేఖ విషయం క్రమశిక్షణ సంఘం చూసుకుంటుందని చెప్పడంలోనే వేటు ఖాయమనే సంకేతాలున్నాయి.క్రమశిక్షణ కమిటీ నిర్ణ యాన్ని ప్రతీ ఒక్క రూ అంగీకరించాలని కూడా ఆయన అనడంలో ఉద్దేశ్యం తేటతెల్లం అయిం దంటున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ మంత్రి కొండా సురేఖకు పొమ్మనే పొగ పెట్టే కార్యక్రమానకి తెరలేపింది. మంత్రి సురేఖకు తెలియ కుండానే పలువురు ఐఎఫ్ఎస్ అధికారులు, ఇతర ఉన్నతా ధికారుల డిప్యూటే షన్లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల నుంచి సోమవారం ఉదయం తిరిగి వచ్చిన తరువాత వరుస భేటీల అనంతరం సా యంత్రం మీడియా సమావేశం అనంతరం కొండా సురేఖ అంశాన్ని విలేక రులు ప్రస్తావించగా క్రమ శిక్షణ కమిటీ అన్నిం టిని పరిశీ లించి నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించిన గంట వ్యవధిలోనే కొండా సురేఖ శాఖల్లో ముఖ్యమైన అటవిశాఖలో డిప్యూటేషన్ల రద్దు సంచలనంగా మారింది.

డిప్యూ టేషన్‌పై ఉన్న అధికారులను పీసీసీఎఫ్ కార్యా లయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అది కూడా ఆమెకు తెలియకుండానే ఉత్తర్వులు వెలువడడంతో ఆమెకు ఖచ్చితంగా పొగపెట్టారని సర్వత్ర ఆరోపణలు విని పిస్తున్నాయి. మరోవైపు సురేఖ వ్యవహారంపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నివేదిక సిద్ధం చేసింది. ఈ నివేదికను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఈ కమిటీ ఇవ్వనుంది. కొండా సురేఖతో పాటు మరో ఇద్దరి వ్యవహారంపై కఠిన నిర్ణయం తీసుకునేలా క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసిన ట్లు తెలుస్తోంది. ఈ నివేదికను ఏఐసీసీకి మహేశ్ గౌడ్ పంపినట్లుగా తెలు స్తోంది. సురేఖ వివరణ కు క్రమశిక్షణ కమిటీ సంతృప్తి వ్యక్తం చేయలేదని సమాచారం.కొండా సురే ఖపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ సిఫా రసు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆమె కూతురు సుస్మిత ఆరోపణలు చేస్తే సహజ న్యాయ సూ త్రం ప్రకారం సురేఖ ఖండించాల్సి ఉందని.. కానీ అలా చేయలేదని ఈ కమి టీ అభిప్రాయపడినట్లుగా ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభు త్వం, పార్టీపై ఎవరు తప్పుడు మాటలు మాట్లాడినా తప్పనిసరిగా చర్యలు ఉం డాల్సిందేనని ఈ కమిటీ స్పష్టం చేసింది. గతంలో కొండా సురేఖను కాపాడా నని, ఇక తానేమీ చేయలేనని మహేశ్ గౌడ్ ఇటీ వల స్పష్టం చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలపై ఇరువురు నేతలు ఈ సమావేశంలో చర్చిస్తున్నారు. ఇటీవల భట్టితో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి భేటీ అయ్యారు. కొండా సురేఖ అం శంపై సీఎం రేవంత్, భట్టి విక్రమార్క చర్చించ నున్నట్లు సమా చారం.మొత్తం మీద నేడో రేపో మంత్రి కొండా సురేఖ మంత్రి పదవితోపాటు పార్టీ నుంచి భహిష్కరిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే ఈ పరి ణామాలన్ని తెలిసే కొండా సురేఖ ప్రత్యామ్నాయ వేదికలను ఏర్పాటు చేసుకుం టున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. బీజేపీలోకి వెళుతుందని కొందరు.. కొత్త పార్టీ ఏర్పాటు చేస్తుందని మరికొం దరు అభిప్రా యపడుతున్నారు. రకర కాల ఊహాగానాల నడుమ కొండా సురేఖ ఉదంతం కాక రేపుతోంది. అయితే బీసీ మహిళా మంత్రి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం కఠిన నిర్ణయం తీసు కుంటుందా? లేక వార్నింగ్‌తో వదిలేస్తుందా? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకం.

### మిస్ యూనివర్స్ ఇండియా 2026 విజేతగా

# 19 ఏళ్ల కేరళ కుట్టి

**ఢిల్లీ:** కేరళకు చెందిన 19 ఏళ్ల లా విద్యార్థిని, మోడల్ కాజియా లిజ్ మెజో 'మిస్ యూని వర్స్ ఇండియా 2026' కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. జైపూర్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో 52 మంది ఫైనలిస్టులను వెనక్కి నెట్టి ఆమె విజేతగా నిలిచారు. దీంతో నవం బర్‌లో పోర్టో రికోలో జరగనున్న 75వ మిస్ యూని వర్స్ పోటీల్లో భారత్ తరఫున ఆమె బరిలోకి దిగనున్నారు. కాజియా స్వస్థలం కేరళ అయిన ప్పటికీ ఆమె బాల్యం ఎక్కువగా యూఏఈలోని అబుదాబిలో గడిచింది. ఎమిరే ట్స్ నేషనల్ స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్, అబుదాబి ఇండియన్ స్కూల్‌లో ఆమె విద్యా భ్యాసం సాగింది. పేజెంట్రీతో పాటు కాజి యాకు కళ లపై కూడా ఆసక్తి ఉంది. 12 ఏళ్ల పాటు శాస్త్రీ య నృత్యంలో శిక్షణ పొందారు. గాయని, సంగీత కళాకారిణిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. డ్రమ్స్, వయోలిన్ వాయించ గలరు. పబ్లిక్ స్పీకింగ్, నటనలోనూ అనుభవం ఉంది. మలయాళ చిత్రం 'షైలాక్' ద్వారా నటిగా కూడా అరంగేట్రం చేశారు. కేరళకు చెందిన కాజియా ప్రస్తుతం లా చదువు తూనే మోడలింగ్‌లో రాణిస్తున్నారు. చిన్న వయసులోనే అందాల పోటీల్లో తన సత్తా చాటుతున్నారు. 17 ఏళ్ల వయసులో మిస్ టీన్ దివా 2024 టైటిల్‌ను గెలుచుకున్నారు. అనం తరం 2025 మిస్ టీన్ ఇంటర్నేషనల్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి ఫస్ట్ రన్నరప్‌గా నిలిచారు. ఈ ఏడాది జరిగిన మిస్ యూని వర్స్ కేరళ 2026 పోటీల్లో విజేతగా నిలిచి.. ఆ టైటిల్‌ను గెలిచిన అత్యంత పిన్న వయస్కు రాలిగా రికార్డు సృష్టించారు. ఇప్పుడు ఏకంగా మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని దక్కించుకోవడం విశేషం.






**శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే అవకాశా లున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. బిటన్ పర్యటన ముగించుకుని వచ్చిన ముఖ్య మంత్రిని సోమవారం పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సచివాలయంలో ప్రత్యేకంగా కలిశారు.**

# సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### ప్రజాప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24 :** శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే అవకాశా లున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. బిటన్ పర్యటన ముగించుకుని వచ్చిన ముఖ్యమంత్రిని సోమవారం పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సచివాలయంలో ప్రత్యేకంగా కలిశారు. ఈ సం దర్భంగా వారితో జరిపిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబం ధించిన భూసేకరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, లేకుంటే ఆ ప్రాజెక్టుల పనులు పూర్తికాబోవని ప్రజా ప్రతినిధులకు స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులందరూ నియోజకవర్గాల అభివృద్ధిపై ఫోకస్ పెంచాలని, నీటిపా రుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూ చించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులకు నిధులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ధనసరి అనసూయ (సీతక), ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీని వాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎంపీలు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సీజేపీ మళ్లీ నిరసన బాట

### జెన్ జీని కేంద్రం మోసగించిందని ఆరోపణ

**ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ ఉదం తానికి వ్యతిరే కంగా ఉద్యమించి యావత్ దేశంలో సంచల నం సృష్టించిన కాక్రోచ్ జనతా పార్టీ దేశ రాజధానిలో మరో నిరసన కార్యక్రమానికి సిద్ధమైంది. సెప్టెంబర్ 5 ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీసు ప్రధాన కార్యాలయం వరకూ మార్చ్ నిర్వహిస్తామని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ పేర్కొన్నారు. జెన్ జీని కేంద్రం మోసగించడాన్ని తాము సహించబోమని చెప్పారు. జెన్ జీని కేంద్రం మోసగించిందని ఆరోపించారు. కేంద్రం జెన్ జీకి ఇచ్చిన మా టను నిలబెట్టుకోకపోవచ్చని తమకు దీక్ష విరమణ రోజునే అనిపించిందని సౌరవ్ దాస్ తెలిపారు. 'జులై 25 దీక్ష విరమణ సంద ర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రం నిలబెట్టు కోకపోవచ్చని నేషనల్ వర్కింగ్ కమిటీ అప్పుడే సందేహాలు వ్యక్తం చేసింది. అందుకే మరో నిరసన కార్యక్ర మానికి సిద్ధమయ్యా ము. ఆత్మహత్య చేసు కున్న నీట్ అభ్యర్థుల కుటుంబాలు, పోలీసు దౌర్జన్యానికి బాధితు లుగా మిగిలిన వారు ఈ కార్యక్ర మంలో పాల్గొంటారు' అని సౌరవ్ దాస్ తెలిపారు. అంతకుముందు సీజేపీ నేషనల్ వర్కింగ్ కమిటీ సమావేశమైన కేం ద్రం జెన్ జీని మోసగించినట్టు తేల్చింది. ఎఫ్ఐఆర్‌ల తొల గింపు, ఆత్మహత్య చేసుకున్న బాధితులకు పరిహారం విషయంలో కేంద్రం తన మాట నిలబెట్టుకోలేదని తేల్చింది. ఈ నేపథ్యంలో



మరో శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించింది.

# మహాధర్నాను జయప్రదం చేయండి

**టీజీఈ జేఏసీ పిలుపు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్‌లో ఉద్యోగ సంఘాల సన్నాహక సమావేశం**

**వాస్తవం : భూపాలపల్లి**



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాబోయే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జేఏసీ చైర్మన్ బూరుగు రవికుమార్, కన్వీనర్ విజయలక్ష్మిల ఆధ్వర్యంలో భాగస్వామ్య సంఘాల ప్రతినిధుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా రాబోయే నిరసనలపై జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌లకు అధికారికంగా మహాధర్నా నోటీసు అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రధానంగా ఈ నెల 27న కలెక్టరేట్ ముట్టడి, ధర్నా కార్యక్రమం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న "పెన్షన్ విద్రోహ దినం" నిరసనలు, మరియు సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో తలపెట్టిన "మహాధర్నా"కు జిల్లా నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలివెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి టీజీఈ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్లు, కో-చైర్మన్లు, కార్యదర్శులు, వివిధ డిపార్ట్‌మెంట్ ఫోరమ్‌ల ప్రతినిధులు, సభ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సమయానికి హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని జిల్లా నాయకత్వం విజ్ఞప్తి చేసింది.

# జైపూర్ మండల కార్యాలయంలో ప్రజావాణి

**మిట్టపల్లి గ్రామ సమస్యలపై బీఆర్ఎస్ నాయకుల వినతి**

**జైపూర్ : వాస్తవం**




జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు సభ్యులు, నాయకులు పాల్గొని మిట్టపల్లి గ్రామ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గ్రామంలోని మూడు ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. మిట్టపల్లి గ్రామ పెద్దవాగుపై నిర్మించిన వంతెన వరద ఉధృతికి ముందు భాగం దెబ్బతిని కూలిపోయే ప్రమాదంలో ఉందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. గ్రామంలోని సుమారు ఒక ఎకరం బొందలగడ్డ భూమి చుట్టుపక్కల వారి ఆక్రమణకు గురైందని, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేసి హద్దులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మిట్టపల్లిలోని 20 గుంటల సాకి కుంట చెరువు భూమిని కూడా పక్కన ఉన్నవారు ఆక్రమించారని, రెవెన్యూ, నీటిపారుదల అధికారులు సంయుక్తంగా సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు జాగటి వెంకటస్వామి, దుట సంతోష్, రమటెంకి మల్లేష్, కొట్రంగి అంజన్న, కొట్రంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## నీతులు చెప్పాల్సిన కాలేజీలు

# నీతి తప్పుతున్నాయా ?

**కాలేజీలలో నకిలీ ఫైర్ ఎన్ఓసిలు..**

**మరి ప్రైవేట్ స్కూల్స్, ఆస్పత్రుల సంగతేంటి ?**

**ఫైర్ ఇంజన్ కూడా దూరని సందులలో ప్రైవేట్ పాఠశాలలు**

**వాస్తవం : రాజేంద్రనగర్**



విద్యార్థులకు నీతులు చెప్పి సక్రమ మార్గంలో నడపాల్సిన కాలేజీలే నీతి తప్పి అక్రమ మార్గాలను ఎంచుకోవడం ఏంటని అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ బోర్డులో కాలేజీల నకిలీ ఫైర్ ఎన్ఓసీల స్కాం బయటపడడంతో పెద్ద దుమారం రేగింది. కాలేజీల నకిలీ ఉదంతాలు బయటపడుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పెద్ద పెద్ద అధికారుల సంతకాలనె ఫోర్జరీ చేసి అనుమతులు పొందడం ఎంతవరకు సబబని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎంత పెద్ద వ్యవస్థనైనా నకిలీలతో అవలీలగా మోసం చేసే విధంగా మన వ్యవస్థలు దాపురించాయని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు దేశాన్ని ఊపేసిన నీట్ పేపర్ లీక్ ఉదంతం. ఇప్పుడు బయటపడ్డ ఫేక్ ఎన్ ఓ సి ల భాగోతం. నీతి, నియమాలు, నిబంధనలను తుంగలో తొక్కుతున్న కొన్ని కాలేజీలు. రూల్స్ తుంగలో తొక్కి కాలేజీ యాజమాన్యాలు లక్షలలో ఫీజులు వసూలు చేయడానికే ప్రాధాన్యమిస్తున్నాయా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోపక్క ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్ పాఠశాలల ఫైర్ ఎన్ఓసి ల సంగతి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్ పాఠశాలలలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఎంతవరకు అమలవుతున్నాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. కొన్ని పాఠశాలల గేటు ముందు వరకు కూడా ఫైర్ ఇంజన్ వెళ్ళలేని పరిస్థితి. ఒకప్పుడు ప్రైవేట్ పాఠశాలలు అంటే విశాల ప్రాంగణాలు కలిగి ఉండేవి. కానీ ఇప్పుడు నడుస్తున్న ట్రెండ్ ఏంటంటే 200 గజాలు అంతకు తక్కువ విస్తీర్ణంలో కూడా ఎలాంటి సెట్ బ్యాక్‌లు లేకుండా పాఠశాలల నిర్వహణ.ప్రైవేట్ పాఠశాలలతోపాటు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు పూర్తి స్థాయిలో ఫైర్ సేఫ్టీ ఎన్ ఓ సి లు పొందడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడే అధికారుల హడావిడి ఆ తర్వాత షరా మామూలే. ప్రమాదాలు జరిగిన అనంతరం కూడా నిబంధనల ఉల్లంఘనను పట్టించుకోకపోవడం దారుణమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నకిలీ సర్టిఫికెట్ల సమర్పణ నిబంధనల ఉల్లంఘన పై విద్యాశాఖ, హైడ్రా తనిఖీలు చేపడుతున్నాయి. అయినా కొన్ని యాజమాన్యాలు నిబంధనలను తుంగలో తొక్కి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్యూఆర్ కోడ్ డిజిటల్ విధానం సక్రమంగా అమలు కాక, ఆన్లైన్ వెరిఫికేషన్ లోపించడం వల్ల నకిలీ ఎన్ ఓ సి ల ఉదంతాలు జరుగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి.నిబంధనలను పాతరేస్తున్న వారి పట్ల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

### కఠిన చర్యలు తీసుకుంటాం

ప్రైవేట్ పాఠశాలల డాక్యుమెంట్ వెరిఫికేషన్ సమయంలో ఎన్ఓసీల విషయంలో ఎలాంటి తేడాలు, అవకతవకలు మా దృష్టికి వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటాం. క్యూ ఆర్ కోడ్ డిజిటల్ విధానం ద్వారా ఎన్ఓసిల జారీ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం ఉండదు. అగ్నిమాపక శాఖ హైడ్రాలో విలీన ప్రక్రియ సందర్భంలో మాన్యువల్‌గా ఎన్ ఓ సిల జారీ జరిగి ఉండవచ్చు. ప్రైవేట్ పాఠశాలలు ఫైర్ సేఫ్టీ విషయంలో ఎలాంటి ఉల్లంఘనకు పాల్పడినా విద్యాశాఖ పరంగా తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల ఎంఈఓ. శంకర్ రాథోడ్.**

# దేవాదుల నీటితో రైతులకు న్యాయం చేయాలి

**మాటలతో కాకుండా చేతల్లో చూపించాలి : బీజేపీ మండల అధ్యక్షుడు అడప రాజు**

**వాస్తవం : వర్ధన్నపేట**



వర్ధన్నపేట మండలంలోని రైతుల సాగునీటి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని బీజేపీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అడప రాజు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందకపోవడం బాధా కరమని ఆయన విమర్శించారు దేవాదుల నీటిని విడుదల చేసి మండలంలోని రైతుల పొలాలకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దేవాదుల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులు నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు రైతుల సంక్షేమానికి ప్ర భుత్వం పెద్దపీట వేస్తున్నామని చెప్పడం కాకుండా క్షేత్రస్థాయిలో రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా మండలంలోని గ్రామాల రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు.దేవాదుల నీరు రైతుల పొలాలకు చేరకపోతే ఆ నీటి ప్రయోజనం ఏమిటని అడప రాజు నిలదీశారు. రైతుల సమస్యలపై రాజకీయ ప్రచారాలకు పరిమి తం కాకుండా తక్షణమే అధికారులను ఆదేశించి దేవాదుల నీటిని విడుదల చేయించా లని డిమాండ్ చేశారు రైతులకు నీరు అందించడం ప్రభుత్వ బాధ్యత. మాటలతో కా కుండా చేతల్లో చూపించాలి అని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించి వర్ధన్నపేట మండల రైతులకు న్యాయం చేయాలని అడప రాజు కోరారు.

## మాడుగులపల్లిలో మండల స్థాయి ప్రజావాణి

**వాస్తవం : మాడుగులపల్లి :**



మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల నోడల్ అధికారి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. వంశీ ధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ యొక్క ప్రజావాణి కార్యక్రమానికి మండల వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి గ్రీవెన్స్ డే లో భాగంగా జరిగినటువంటి కార్యక్రమానికి మాడగులపల్లి రెండు, గోపాలపురం ఒకటి దరఖాస్తులు వచ్చాయని వచ్చినటువంటి మూడు దరఖాస్తులను ఆయా శాఖలకు పంపించడం జరిగిందని తెలిపారు.

## చెన్నూరు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**45 మంది కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలింపు**




**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

సోమవారం నాడు చెన్నూరు లయన్స్ క్లబ్ కరీంనగర్‌లోని రేకుర్తి ఉదార నేత్ర వైద్య శాల వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో చెన్నూరు లోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించగా 65 బి పి,షుగర్, కంటి పరీక్షల అనంతరం 45 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు రేకుర్తి ప్రతినిధి ప్రభాకర్ మరియు చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ ప్రకటించారు.మంగళవారం కంటి ఆపరేషన్స్ అవుతాయి.బుధవారం నాడు చెన్నూరుకు తిరిగి వస్తారని చెన్నూరు క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ తెలిపారు.చెన్నూరులో జరిగిన ఉచిత కంటి శిబిరం నిర్వహణ అయిన ఖర్చును చెన్నూరు ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్ లాల్ లహోటి సోదరుడు డాక్టర్ ఓం లహోటి అమ్మ నాన్న కీర్తిశేషులు బాన్సిదర్ లహోటి కౌసల్య బాయిలహోటి లాహోటి జ్ఞాపకార్థం సుమారు 15,000 రూపాయలు స్పాన్సర్ చేసినందుకు క్లబ్ అధ్యక్షులు లయన్ నిమ్మల సాగర్ ,జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ ప్రముఖ వైద్యులు శంకర్ లాల్ లాహోటి, జోన్ చైర్ పర్సన్ లయన్ జాడి తిరుపతి, 320జి జిల్లా కాబినెట్ సభ్యుడు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, క్లబ్ కార్యదర్శి లయన్ కప్ప ప్రతాప్ సింగ్, సభ్యులు లయన్ బొల్లంపల్లి నాగరాజా గౌడ్, లయన్ కట్ట సదానందం, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ పప్పిరెడ్డి దీక్షిత్, సామాజిక కార్యకర్తలు నాతంగారి సత్యనారాయణ, పంచకోటి రజనీకాంత్, ముత్యాల శ్రావణి, ఆశ సిబ్బంది ఎస్ ఉమా, ఏ లక్ష్మి, డి రాధ, టి సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 17 ఫిర్యాదులు

**వాస్తవం : బెజ్జంకి ఆగస్టు 24**

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మండలం నుండి 17 ఫిర్యాదులు వచ్చినట్లు నోడల్ అధికారి, ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. రెవెన్యూకు సంబంధించి 9 దరఖాస్తులు రాగా ఐబి 1, ఆర్ అండ్ బి 2, పంచాయతీరాజ్ కు సంబంధించి 5 ఫిర్యాదులు వచ్చినట్లు నోడల్ అధికారి ప్రవీణ్ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను ఆయాశాఖలకు పంపినట్లు స్పష్టం చేశారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి 8074124190



# వన మహోత్సవ లక్ష్యాలను
# గడువులోగా పూర్తి చేయాలి

**రాష్ట్ర అటవీ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వాస్తవం : నిర్మల్ జిల్లా ప్రతినిధి**




వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వనమహోత్సవ కార్యక్రమం అమలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను ఇప్పటివరకు నాటిన మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు.నర్సరీలో అందుబాటులో ఉన్న మొక్కలు జియో ట్యాగింగ్ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం అనుకూలమైన వర్షాలు కురుస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రేపటి నుండి అన్ని జిల్లాల్లో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు..జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లాలు విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం అయ్యే విధంగా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని అటవీ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ మున్సిపల్ తదితరులు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు జియో టాకింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ .బో బడే. డి ఆర్ డి ఓ విజయలక్ష్మి ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటికి వెళ్తున్న వ్యక్తిపై దారి దోపిడీ

**వాస్తవం : పటాన్ చెరు**

అర్ధరాత్రి వేళ ఇంటికి వెళ్తున్న వ్యక్తి వద్ద దారి దోపిడీ చేసిన ఏడుగురు దోపిడీదారులను కొల్లూరు పోలీసులు కటకటాల్లోకి నెట్టారు. ఈ నెల 21న నలగండ్లలోని సమో సా రెస్టారెంట్‌లో పనిని ముగించుకొని తిరిగి తన రూమ్ కి వెళ్తున్న మహేష్ అనే వ్యక్తినీ మార్గ మధ్యలో ఎస్ఆర్ స్విమ్మింగ్ పూల్ వద్దకు రాగానే మూడు ద్విచక్ర వాహనాల పై వచ్చిన తొమ్మిది మంది యువకులు అతనిపై దాడి చేసి అతని వద్ద ఉన్న నగదు 4700 రూపాయలను దోచుకొని అక్కడి నుండి పరారు అయ్యారు. దీంతో స్థానిక కొల్లూరు పోలీసు స్టేషన్‌కు వెళ్లి మహేష్ కంప్లైట్ ఇవ్వగా పోలీస్‌లు కేసు నమోదు చేసి ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇంకో ఇద్దరు పరారీలో ఉన్నట్లు కొల్లూరు పోలీసులు తెలిపారు. నిందితులు 1. సంకుల చంద్రు,2. సంగమేశ్, 3. సిద్ధి రామ్ చరణ్ మిగతా నాలుగు మైనర్లు కావడంతో వారిని జువెనిలే హోమ్‌కు తరలించారు.



## ప్రజా స్థలాల పరిరక్షణకు విశ్వహిందూ పరిషత్ వినతి

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ మున్సిపల్ 11వ వార్డులోని సర్వే నంబర్లు 1389, 1390, 1391లో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి ప్రజా ప్రయోజనాలకు కేటాయించిన స్థలాలను పరిరక్షించాలని కోరుతు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారికి విశ్వహిందూ పరి షత్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ నివాస ప్రాంతంలో ఉన్న సదరు సర్వే నంబర్లలో ఇప్పటికే మసీదు నిర్మాణం జరిగిందని, అలాగే లేఅవుట్‌లో ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలంలో షాదీఖానా నిర్మాణం జరుగు తోందని తెలిపారు.ఈ నిర్మాణాలకు సంబంధిం చిన అనుమతులు, భూమి వినియోగం, లేఅవుట్ రికార్డులు, తదితర అంశాలను సం బంధిత రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమగ్రంగా పరిశీలించి, క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి, కార్యదర్శి గుండు జి గోపాల్, జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు, తిప్పర్తి సాయి కృష్ణ పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం
## రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా అమరవేణి నర్సాగౌడ్

**వాస్తవం : నిర్మల్**



సోమవారం హైదరాబాదులో జరిగిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన అమరవేణి నర్సాగౌడ్‌ని రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. అమరవేణి నర్సాగౌడ్ గత 30 సంవత్సరాలుగా విద్యార్థి నేతగా ప్రస్థానం మొదలు పెట్టి మోకుదెబ్బ సభ్యుడి నుండి తెలంగాణ ఉద్యమంలో ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ఉద్యమ నేతగా ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజా ఉద్యమాలలో పనిచేసిన అమరవేణి నర్సాగౌడ్ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల వరకు బీసీ కులాలను ఐక్యం చేసి బీసీలకు రాజ్యాధికారం దక్కెవిధంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మించాడానికి కృషి చేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు అనుముల భాస్కర్, మోకుదెబ్బ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్ పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలి

**హెచ్‌ఎండీఏ కమిషనర్, మెట్రో రైల్వే మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**వాస్తవం : పటాన్ చెరు**

హెచ్ఎండీఏ కమిషనర్, మెట్రో రైల్వే మేనేజంగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ను కలిసి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు కీలక సమస్యలపై చర్చించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగింపు అంశంపై చర్చించడం జరిగింది. పటాన్‌చెరు ఎగ్జిట్-3 నుంచి ఎగ్జిట్-4, సుల్తాన్‌పూర్ మధ్య పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. కొల్లూరు ఎగ్జి ట్-2 వద్ద పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు.



# ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడిగా దాసరి శివరాం

**వాస్తవం : ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దాసరి శివరాంని ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్, ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎం.రాజు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎం.రాజు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ క్లబ్ మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. దాసరి శివరాం నాయకత్వంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ మరింత అభివృద్ధి సాధించి, క్రీడాకారులకు మంచి వేదికగా నిలవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ, యువజన సంఘాల అధ్యక్షుడురేగుల కార్తీక్, వార్డు సభ్యుడురాకం సుమన్, యువజన సంఘాల సభ్యులు చిట్టి ప్రదీప్ రెడ్డి, మామిడి రాజేల్లం, జక్కుల రాజు, బైరి శ్రీనివాస్, మామిడి మహేందర్, బాలు టైగర్, గంగం అనిల్, గడ్డం మహేందర్, ఎంద్ర నరేష్, నార్ల సాయిరాం, చింతకుంట శ్రీకాంత్, ఒల్లాల శ్రీనివాస్, కిసరి బాబు, అంతటి ప్రశాంత్, దాసరి రాజు, ఎర్రోజు సంతోష్ కుమార్, జేరిపోతుల దాసు, చేరాల రాహుల్, దాసరి జనార్ధన్, యాస నిఖిల్, పెద్ది హరీష్, యాస సన్నీ, చెలిమెల ప్రశాంత్, తిప్పారపు ఆనంద్, రాగుల సిద్ధు, దుర్మట్ల ప్రశాంత్, కుంటాల సాయి, వెలిచాల నవీన్, వానరాసి అశ్విత్,తదితరులు పాల్గొన్నారు.

### ఆసుపత్రి నిర్మాణ పనులను
## పరిశీలించిన మంత్రి పొన్నం



**వాస్తవం : హుస్నాబాద్ :**

హుస్నాబాద్ పట్టణంలో నిర్మితమవుతున్న 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం పరిశీలిం చారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి, పనుల నాణ్యత, వేగం, నిర్మాణ ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఆసుపత్రి నిర్మాణ పనులను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి భవనం పూర్తయితే ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయాలు మరింత చేరువ కానున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.నిర్మాణ పనుల సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి, ఆసుపత్రి భవన నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

### గీత కార్మికులకు
## ఐడి కార్డులు పంపిణీచేసిన సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ సీఐ



**వాస్తవం: ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన 11మంది గీత కార్మికులకు సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ సిఐ ఎం శ్రీనివాస్ సోమవారం గీత కార్మికులకు పెన్షన్ దరఖాస్తుల కోసం గాను గీత కార్మిక ఐడి కార్డులను పంపిణీ చేశారు అర్హులైన గీత కార్మికులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన గీతకార్మిక సంఘ సభ్యులను కోరారు 50 సంవత్సరములు నిండిన గీత కార్మికులు ఐడి కార్డ్ కలిగినటువంటి వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన గీతకార్మిక సభ్యులను కోరారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై బత్తిని ప్రణీత్ గౌడ్, ఇల్లంతకుంట గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అంతటి రమేశ్ గౌడ్ కోశాధికారి ముంజ భాస్కర్ ,సారా రమేశ్ గౌడ్, కొయ్యడ రామచంద్రం పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు
# అండగా ఉంటాం

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**జిల్లా ఎస్పీతో మృతులకు ఆది శ్రీనివాస్ నివాళి**



**వాస్తవం : వేములవాడ**

చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రకటించారు.రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా తమ కుటుంబ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు కారుతో కుటుంబీకులతో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన రక్తసంబంధీకులు నలుగురు మృతి చెందారు. ప్రమాదంలో షాదుల్లాతో పాటు ఆయన భార్య హాసీనా, మరో హాసీనా, పదో తరగతి చదువుతున్న చిన్నారి మృతి చెందడం బాధాకరమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు.వేములవాడ పట్టణంలోనీ ఏరియా ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను సోమవారం ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరామర్శించి, ఓదార్చారు. మృతదేహాలకు నివాళి అర్పించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందజేస్తామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**వాస్తవం : పటాన్ చెరు**



పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు ప్రశాంత్ (32) మృతి. ప్రశాంత్ ద్విచక్ర వాహనంపై పటాన్ చెరు వైపు వెళ్తుండగా ప్రవేట్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల రోదనలు స్థాని కులను కలచివేశాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్ మార్టం నిమితం మృతదేహాన్ని ప్రభుత్వా ఆస్పత్రికి తరలించారు.

వాస్తవం



# పిచ్చి మొక్కలతో మద్దూరు ఎంపీడీవో కార్యాలయం

### పాములు,విష జీవుల భయంతో ప్రజలు

### అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

**వాస్తవం - మద్దూరు**



మద్దూరు మండల పరిషత్ కార్యాలయం ప్రస్తుతం పిచ్చి మొక్కలతో దర్శనమిస్తోంది. కార్యాలయం చుట్టూ, ఆవరణ మొత్తం మోకాలి ఎత్తున పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. వర్షాకాలం కావడంతో విపరీతంగా పెరిగిన ఈ పిచ్చి మొక్కలను తొలగించకపోవడంతో కార్యాలయానికి నిత్యం వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం వచ్చే రైతులు,మహిళలు పిచ్చి మొక్కల మధ్య నుంచే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది.పిచ్చి మొక్కల కారణంగా పాములు, తేళ్లు వంటి విష జీవులు సంచరించే ప్రమాదం ఉందని, దీంతో కార్యాలయానికి రావాలంటేనే భయమేస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యం లేక దోమలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోతున్నారు. మండల పరిపాలనకు కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయమే ఇలా ఉంటే, గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని స్థానికులు విమర్శిస్తున్నారు. స్వచ్ఛ భారత్, పల్లె ప్రగతి అంటూ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంటే, అధికారులు కూర్చునే కార్యాలయం పరిసరాలనే శుభ్రంగా ఉంచుకోవడం లేదని మండిపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి, పరిసరాలను శుభ్రం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మధునయ్య వర్ధంతి సందర్భంగా మానవత్వం చాటుకున్న కుటుంబ సభ్యులు



**జైపూర్ : వాస్తవం**

జైపూర్ మండలం రామారావుపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు దుర్గం మధునయ్య 3వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మాతా శిశు ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రోగులు, వారి సహాయకులు, స్థానికులకు భోజనాలు అందించారు.మధునయ్య భౌతికం గా లేకపోయినా ఆయన జ్ఞాపకాలు తమ హృదయాల్లో ఎప్పటికీ ఉంటాయని, ప్రతి ఏటా వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గం సుగుణ, దుర్గం శ్యామ్‌కుమార్, సల్లూరి శ్రీకాంత్, శ్రవణ్‌కుమార్, నవీన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి అండగా నిలిచిన కందుల దంపతులు

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**



రామగుండం ప్రాంతంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సోదరి కల్లెడ దివ్య వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని చంద సంఘాల ఐక్యవేదిక నిర్వాహకులను ఆశ్రయించడంతో, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు మరియు వారికి తెలిసిన దాతల సహకారంతో ఆగస్టు 26వ తేదీన బుధవారం రోజున దివ్య వివాహాన్ని ఘనంగా నిర్వ హించడం జరుగుతుందన్నారు. మారేడుపాకకు చెందిన కందుల స్వప్న లింగయ్య దం పతులు మరియు వారి పిల్లలు అభిలాష్, శ్రీ హర్ష ఆధ్వర్యంలో నేడు దివ్య వివాహానికి పుస్తె మట్టెలు, మరియు మంచాలు పరుపులతో పాటు ఇతర సామాగ్రి పెళ్లికూతురు దివ్యకు అందిచడం జరిగిందని వారు పేర్కొన్నారు .నిరుపేద కుటుంబానికి చెందిన దివ్య వివాహనికి సహాయం చేయడం సంతోషంగా ఉందని లింగయ్య పేర్కొన్నారు.అనంతరం స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక నిర్వాహకులు మద్దెల దినేష్, గోలివాడ చంద్రకళ మాట్లా డుతూ ఆగస్టు 26వ తేదీన దివ్య వివాహానికి మానవత దృక్పథం ఉన్నవారు, తమకు తోచిన సహాయం చేయగలరని, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు వివిధ రకాలుగా దివ్య కుటుంబానికి అన్ని రకాలుగా అండగా నిలవడం అదేవిధంగా దాతలు కూడా స్పందిం చి వివాహానికి అన్ని రకాలుగా అండగా నిలవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. పేదింటి ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారంగా మారకుండా, వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక నుండి ఎంతోమంది నిరుపేద ఆడపిల్లలకు వివాహాలు చేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు కంది సుజాత, రవళి మరియు ఎం.ఏ. గౌస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షురాలిగా కుల్లా పావని యాకాంతం

**వాస్తవం : వర్ధన్నపేట**



వర్ధన్నపేట మండల సర్పం చుల ఫోరమ్ మండల అధ్యక్షు రాలిగా వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ కుల్లా పావని యాకాంతంను నియమించినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న తెలిపారు. ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు పావనిని మండల అధ్యక్షురాలిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పావనికి అభినందనలు తెలిపారు. సర్పంచుల సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తూ, మండల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డైట్ క్యాంటీన్‌లో ఆహార భద్రతా అధికారుల తనిఖీలు

**వాస్తవం : భూపాలపల్లి**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డైట్ క్యాంటీన్‌లో సోమవారం ఆహార భద్రతా అధికారి జి. వరుణ్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముడి పదార్థాల నిల్వకు సరైన సౌకర్యాలు లేకపోవడం, ఆహార పదార్థాలను నిర్వహించే సిబ్బంది టోపీలు, చేతి తొడుగులు ధరించకపోవడం మరియు వారి వద్ద వైద్య ధృవపత్రాలు లేకపోవడం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. ఈ విషయమై కాంట్రా క్టర్‌కు నోటీసు జారీ చేసి, ఆహార నమూనాలను సేకరించి పరిశీలన నిమిత్తం ల్యాబ్‌కు పంపించినట్లు అధికారి తెలిపారు.




## అధిక ధరలకు మద్యం విక్రయాలను అరికట్టాలి

### భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్


**వాస్తవం : సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కొన్ని వైన్ షాపులు వారు సిండికేట్ విధానంలో బెల్ట్ షా పులకు వారికి మద్యం సరఫరా చేసే సమయంలోనే ఎం ఆర్ పి కంటే సుమారు రూ.10 అదనంగా వసూలు చేస్తున్నారని, అనంతరం బెల్ట్ షాపుల నిర్వాహకులు ఆ అదనపు మొత్తంతో పాటు మరో రూ.30 వరకు కలిపి గ్రామాల్లో ఒక బీరు, లేదా క్వార్టర్ బాటిల్ పై రూ.30 నుంచి రూ.40 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ కు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దొబ్బ ల ప్రవీణ్ కుమార్ మాట్లా డుతూ ప్రభుత్వం నిర్ణయించిన ఎం ఆర్ పి ధరలకు మద్యం విక్రయించాల్సి ఉండగా, వైన్స్ షాపులు బెల్ట్ షాపులు గ్రామీణ ప్రాంతాల్లో వినియో గదారుల నుంచి ఇష్టారా జ్యంగా అధిక ధరలు వసూలు చేస్తున్న పరిస్థితి ఏర్పడిం దని, ఒక బీరు లేదా క్వార్టర్‌పై అదనంగా రూ.30--రూ.40 చెల్లించాల్సి రావడంతో కూలి పని చేసే వారు,రోజు వారి కార్మికులకు సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని అన్నారు. కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు హరీష్, మహేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

జిల్లాలోని అన్ని ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే మండల స్థాయి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంతోపాటు ఆయా రెవెన్యూ డివిజన్ అధికారుల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుండగా, ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారుల హాజరును పరిశీలించారు. గత వారం ప్రజావాణికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? తదితర అంశాలపై ఆరా తీశారు. చేయూత నూతన పెన్షన్‌ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులను పరిశీలించారు. చేయూత పెన్షన్ కోసం కావలసిన వివిధ ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులు త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల ప్రజావాణిలో ఎంపీడీఓ సత్తయ్య, డిప్యూటీ తహసీల్దార్ వేణు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 142 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### ఎంపీడీవో కృష్ణమూర్తి



**వాస్తవం : మనోహరాబాద్:**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో కృష్ణమూర్తి అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు అధికారులకు తమ వినతిపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు,వినతులను అధికారులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డిలతోపాటు ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ కలుపు మొక్కలను నిర్మూలించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

విదేశీ కలుపు మొక్కల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఈకో ఫాన్ సొసైటీ విదేశీ కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన, గుర్తింపు కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. విదేశీ ఆక్రమణ మొక్కల నిర్మూలన ఉద్యమానికి ప్రతీకగా రూపొందించిన ప్రత్యేకమైన "థం బ్స్ డౌన్" సంకేతాన్ని పాల్గొన్న వారందరు ప్రదర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విదేశీ మొక్కల జాతుల వ్యాప్తిని అడ్డుకుని, వాటిని నిర్మూలించి, స్థానిక జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెట్టుసాయి సంపత్, రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్




**వాస్తవం : మనోహరాబాద్:**

విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారాపు రామచంద్రరావు చేపట్టిన రెండు రోజుల దీక్షకు మద్దతుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ సోమవారం పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు,వారి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింఘం సత్యయ్య,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్ చందా అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య పరిశ్రమను తొలగించాలి

**బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి**



**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి,చెట్ల గౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎంఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ పరిశ్రమను వెంటనే తొలగించాలని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ మేరకు గ్రామాల ప్రజలు,ప్రజాప్రతినిధులతో కలిసి సోమవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శి జి.రవి ఐఏఎస్,రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ నుంచి వెలువడుతున్న వాయు,జల,శబ్ద కాలుష్యంతో ప్రజలు,పశువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,భూగర్భ జలాలు కలుషితమై పంటలకు నష్టం జరుగుతోందని అన్నారు. సమస్యపై స్పందించిన అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. పరిశ్రమను తొలగించే వరకు ప్రజల తరఫున చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,సర్పంచ్ నీలం సాయి కుమార్ గౌడ్,మాజీ సర్పంచులు నాగభూషణం ముదిరాజ్,పూల అర్జున్,నాయకులు దాసరి నరేష్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్,పార్టీ శ్రేణులు ప్రజా ప్రతినిధులు, రంగాయిపల్లి,చెట్లగౌరారం ప్రజలు పాల్గొన్నారు.

# గుమ్మడిదల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**అభివృద్ధి కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ**

**మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత**

**ప్రజల అవసరాలకు అనుగుణంగానే అభివృద్ధి ప్రణాళికలు**

**అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం అభినందనీయం**

**ఒక కోటి 69 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు**

**శంకుస్థాపన : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**వాస్తవం : గుమ్మడిదల**

నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యక్రమాలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లిలో న్యూల్యాండ్ పరిశ్రమ సహకారంతో 86 లక్షల 50 వేల రూపాయలతో రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు, వీరన్న గూడెంలో 15 లక్షల సిఆర్ఆర్ నిధులతో అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు, గుమ్మడిదల లో హానర్ ల్యాబ్స్, మైత్రి పరిశ్రమల సౌజన్యంతో 45 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, యూజీడీల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.. అనంతరం నాగిరెడ్డి గూడెం గ్రామంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 22 లక్షల రూపాయలగో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా అభివృద్ధి పనులను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ తదితర మౌలిక వసతులు బలోపేతం చేయడం ద్వారా ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. గుమ్మడిదల ప్రాంత అభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యాలు, పారిశ్రామిక సంస్థలు సామాజిక బాధ్యతతో భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు పరిశ్రమల సహకారం కూడా అందితే అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గుమ్మడిదల మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎక్కడా రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావ్ పటేల్

**కేజీబీవీలో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం**

**వాస్తవం : నిర్మల్**




ముధోల్ నియోజకవర్గంలోని తానూర్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ ప్రారంభించారు. గతేడాది ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థినులు తమకు స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం కల్పించాలని మోహన్‌రావు పాటిల్‌ను కోరారు. విద్యార్థినుల విజ్ఞప్తికి స్పందించిన ఆయన తాగునీటి సదుపాయం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పాటిల్ మాట్లాడుతూ ప్రజా ట్రస్ట్ అత్యవసర సమయాల్లో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ముధోల్ నియోజకవర్గ పరిధిలో అగ్ని ప్రమాదాలు, పాము కాటు, పిడుగుపాటు, షార్ట్‌సర్క్యూట్, వరదలు వంటి ప్రమాదాలు సంభవించినప్పుడు బాధిత కుటుంబాలకు ట్రస్ట్ తరఫున సహాయం అందిస్తామని తెలిపారు. విద్యారంగానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ముధోల్ నియోజకవర్గంలో విద్యార్థులు, యువత పోటీ పరీక్షల్లో ముందుండేలా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాసరలో సరస్వతీ అమ్మవారి క్షేత్రం ఉన్న ప్రాంతంలో విద్యాపరంగా ఎవరు వెనుకబడకూడదన్న లక్ష్యంతో విద్యా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సెంటర్ ద్వారా ఇప్పటివరకు 19 మంది అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ అలేఖ్య, తానూర్ మండల సర్పంచ్ సునంద పాటిల్, శివాజీ పాటిల్, బామ్ని సర్పంచ్ గణేష్ బొంద్రట్, సర్పంచ్ రవీందర్ పాటిల్, ఎల్వంత్ సర్పంచ్ సురేష్ బోల్సా, ఉప సర్పంచ్ రాందాస్ పాటిల్, భైంసా కౌన్సిలర్ దిలీప్, మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్‌తో పాటు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు



**వాస్తవం : మాడుగుల**

మాడుగుల మండల పరిధిలోని కాట్రగాని తండా గ్రామానికి చెందిన కాట్రావత్ బుజ్జి భర్త లేట్ మల్య ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఆమె కుమారుడు కాట్రావత్ గోవర్ధన్,వయసు:20 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం అతను పదో తరగతి పూర్తి అయిన తరువాత మానసిక స్థితి బాగాలేక ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు గతంలో 7 నెలల క్రితం మానసిక స్థితి బాగోలేక ఇంటి నుంచి నడుచుకుంటూ వెళ్లి తర్వాత మరుసటి రోజు ఇంటికి వచ్చినాడు. మరల తేదీ 23.08.2026 రోజు సాయంత్రం.ఆరు గంటలకు ఆమె కుమారుడు నాగిళ్ల గ్రామా నికి వెళ్లి కటింగ్ చేసుకుని వస్తానని చెప్పి హీరో హోండా బైక్ పై బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు అని అతని గురించి చుట్టుపక్కల వారిని.బంధువుల వద్ద వెతుకగా ఎటువంటి సమాచారం లభించలేదని తెలిపింది. అతని కుమారుడు ఎత్తు ఆరు అడుగులు, ఇంటి నుంచి వెళ్లేటప్పుడు వైట్ కలర్ షర్టు.జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు అని ఫిర్యాదు ఇవ్వగా ఆమె ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.. వ్యక్తి వివరాలను తెలిసినచో మాడుగుల పోలీస్ స్టేషన్ నెంబర్ 8712662674కు తెలుపగలరని మాడుగుల సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

**సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల అభినందనలు**

**ఉస్మాన్ నగర్ బి మ్యాక్ సొసైటీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**



**వాస్తవం : రామచంద్రాపురం**

కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మానగర్ బి మ్యాక్ సొసైటీలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఉమేష్ సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి మ్యాక్ సొసైటీ కాలనీ ప్రజల సంక్షేమానికి అండగా ఉంటున్నామని తెలిపారు. తాగునీటి సమస్యను సైతం పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేయడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీశైలం, శ్రీపాల్ రెడ్డి, సాగర్, కాలనీ ప్రెసిడెంట్ సంజీవ్ ప్రసాద్, మాధవరావు, ఏడుకొండలు, ప్రభాకర్ రెడ్డి, వాసుదేవరావు, శివ నారాయణ, గోవర్ధన్, సందీప్ రెడ్డి, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**కలెక్టర్ ప్రతిమ సింగ్**




**వాస్తవం : మనోహరాబాద్ :**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు.వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు,వాగులు,వంకలు,రహదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేలా అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

## పొక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

**వాస్తవం : సిరిసిల్ల**



సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన (పోక్సో) కేసులో నిందుతుడికి 5 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధికా జైస్వాల్ సోమవారం తీర్పు వెల్ల డించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక డ్యాన్స్ అకాడమీ లో జంగ్లి రఘు అనే డ్యాన్స్ మాస్టర్ మైనర్ బాలికలతో అసభ్యకరంగ ప్రవర్తించగా, బాలిక యొక్క తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి సిరిసిల్ల సీఐ ఉపేందర్ కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కి తర లించడం జరిగిందని,దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు విచారణలో భాగంగా కోర్టు మానిటరింగ్ ఎస్ఐలు రవీందర్ నాయుడు, శ్రవణ్ యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ జనార్దన్, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్, పొక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 8 మంది సాక్షులను ప్రవేశపెట్టగా నిందితుడికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. శిక్ష పడడంలో కృషిచేసిన పోలీస్ అధికారులను, పిపిలను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ

### రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**వాస్తవం చిగురుమామిడి:**

హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వ పథకాలు,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్న తీరును పరిశీలిస్తూనే గ్రామాల అభివృద్ధిలో భాగంగా పల్లె పల్లెకు పొన్నం అన్న కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ నవాబుపేట ఇందుర్తి ఓగులాపూర్ గునుకులపల్లె గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాలలో అధికారుల సమక్షంలో గ్రామాల అభివృద్ధి,ప్రజా సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు,తద్వారా రాష్ట్రంలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్దంగా ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.కొండాపూర్ గ్రామస్తులంతా ఐక్యంగా ముందుకు కొనసాగుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురావడంతో దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలనలో గ్రామ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మహాలక్ష్మి పథకం కింద 52 మంది లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ అందుతుందని, 50 మంది శివశక్తి మహిళలకు రూ 19.84 లక్షల వడ్డీ లేని రుణాలు అందాయని గ్రామస్తులకు అందుతున్న తదితర సంక్షేమ పథకాల వివరాలను అధికారులు వెల్లడించారు.నవాబుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రగతి నివేదికను అధికారులు వెల్లడించారు. గ్రామంలో 21 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయి అన్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా 754 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుందన్నారు.1143 మంది రైతులకు రైతు భరోసా కింద రూ 6.90 కోట్లు,452 మంది రైతులకు రుణమాఫీ కింద రూ 4.09 కోట్లు ప్రయోజనం చేకూరిందన్నారు.రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి, పెన్షన్లు వంటి వివిధ ప్రయోజనాలను అధికారులు వివరించారు.ఇక గ్రామంలో విద్యుత్ సమస్య ప్రధాన సమస్యగా ఉందని గ్రామస్తులు లేవనెత్తగా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం ఆసుపత్రులలో వైద్య సేవలు ప్రజలు వినియోగించుకోవాలన్నారు.ఇందుర్తిలో ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకొచ్చిన రైతులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి పథకం రైతు భరోసా రైతు రుణమాఫీ రైతు బీమా పెన్షన్లు రేషన్ కార్డులో మంజూరు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ప్రయోజనాలు పొందుకుంటున్న వివరాలను అధికారులు వెల్లడించారు.ఓగులాపూర్ లో గ్రామ




స్తులు లేవనెత్తిన భూ సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.గత ప్రభుత్వ హయాంలో తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణం పేరుతో సేకరించిన భూముల అంశాన్ని రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.గ్రామ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ముంపునకు గురైన భూముల్లో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు సంక్షేమ పథకాల వివరాలు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ షర్మిల,డిపిఓ జగదీశ్వర్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తహశీసిల్దార్ కనుకయ్య,ఎంపీడీఓ రామ్మోహన చారి,వివిధ శాఖల అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా కర్రోళ్ల నవజీవన్

**వాస్తవం:మద్దూరు**



దళిత జర్నలిస్టుల ఫోరం సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడిగా చేర్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కర్రోళ్ల నవజీవన్ నియమితులయ్యారు.ఈ మేరకు ఫోరం రాష్ట్ర నాయకత్వం ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని దళిత, బడుగు, బలహీన వర్గాలకు చెందిన జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం సూచించింది.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి నవజీవన్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం, రక్షణ, అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.నవజీవన్ నియామకంపై పలువురు పాత్రికేయులు, దళిత సంఘాల నేతలు, ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## తల్లి మందలింపుతో కొడుకు బలవన్మరణం



**వాస్తవం :మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముమ్మడి మహేష్ (25) ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం జరిగిన బోనాల జాతరలో పాల్గొన్న సమయంలో మహేష్ ఫోన్ పోయినట్లు సమాచారం.సోమవారం ఉదయం ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా,తల్లి మందలించడంతో మనస్తాపానికి గురై ఇంట్లోకి వెళ్లి ఉరేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు..

## ఉద్యోగుల సంక్షేమం కోసం 27న మహా ధర్నా

### జిల్లా సంయుక్త చర్యా కమిటీ



**వాస్తవం : జైపూర్**

రాష్ట్ర ఉద్యోగ సంఘాల సంయుక్త చర్యా కమిటీ పిలుపు మేరకు ఈ నెల 27న ఐడీఓసీ నస్పూర్ లో నిర్వహించనున్న మహా ధర్నా, నిరసన కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంచిర్యాల జిల్లా సంయుక్త చర్యా కమిటీ ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి, ఎన్జీవో సంఘం అనుబంధ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకురాలు భాగ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్ రాజకుమార్, వైద్యాధికారి డా. శ్రావ్య, పశువైద్యాధికారి డా. వెంకటేష్, గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ రాజమల్లయ్య, వ్యవసాయ అధికారి సయిదా, వసతి గృహ సంరక్షకుడు మల్లేష్, అంగన్వాడీ పర్యవేక్షకురాలు గాయత్రి, గృహ నిర్మాణ సహాయ ఇంజనీర్ కాంక్ష, ఐకేపీ సహాయ కార్యక్రమ నిర్వహణాధికారి సంతోష్, పంచాయతీ కార్యదర్శులు ఏ. సత్యనారాయణ, ఉదయ్ కుమార్, పి. సురేష్, బి. విష్ణు వర్ధన్, ఐ. తిరుపతి, ఏ. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ముందు

## రోడ్డు అధ్వానం

### విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు



**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలంలోని పన్నూరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ముందు రహదారి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి అధ్వానంగా ఉండటంతో పాఠశాలకు వచ్చే వారికి రాకపోకలు కష్టతరంగా మారాయి.ముఖ్యంగా పాఠశాల హాస్టల్‌కు అవసరమైన కూరగాయలు, పాలు, తాగునీరు తదితర సామగ్రిని తీసుకువచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో వాహనాలు పాఠశాల వరకు చేరుకోవడం కష్టంగా మారిందని తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల భద్రత, పాఠశాల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి, సౌకర్యవంతమైన రాకపోకలకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం కోరుతున్నారు.

### వాణిజ్య పనుల శాఖ కార్యాలయంలో

## ఏసీబీ దాడులు

**వాస్తవం : నిర్మల్**



నిర్మల్ జిల్లా కేంద్రంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వాణిజ్య శాఖలో 50వేల రూపా యలు లంచం తీసుకుంటూ స్టేట్ టాక్స్ ఆఫీసర్ ఎస్ టి ఓ కొప్పెలా గోదావరి సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయికృష్ణ లను ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికా రులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు జువెలరీ షాప్ ఎడిట్ నివేదిక కోసం వీరు లం చం డిమాండ్ చేశారు .ఏసీబీ దాడుల వివరాలు ప్రకారం ఆగస్టు 24 న కొప్పెల గోదా వరి ఎస్ టి ఓ నిర్మల్ సర్కిల్లో. మంత్రి సాయి కృష్ణ సీనియర్ అసిస్టెంట్ లంచం 50 వేల రూపాయలను తీసుకుంటూ దొరికారు. మొత్తం లక్ష రూపాయలను డిమాండ్ చేయ గా చివరకు 50,000 రూపాయలకు ఒ ప్పందం కుదుర్చుకున్నారు దీనికి ప్రధాన కారణం మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ జ్యువెలరీ వ్యాపారికి 2022-23 అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరాలలో ఆడిట్ లెక్కల్లో అనుకూలమైన నివేదిక ఇవ్వడానికి ఈ లంచం తీసుకున్నారు. దీనిపై ఏసీబీ అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

### స్నేహితుడి కుటుంబానికి

## అండగా మేమున్నాం

### రేబర్తి పూర్వ విద్యార్థులు



**వాస్తవం : మద్దూరు**

స్నేహానికి మించిన బంధం లేదని నిరూపిస్తూ మద్దూరు మండలానికి చెందిన పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. మద్దూరు మండలం రెబర్తి ప్రాథమిక పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో కలిసి చదువుకున్న తమ సహచర విద్యార్థి ఎర్రబచ్చల నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నరేష్ మృతితో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది.ఈ విషయం తెలుసుకున్న అదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు స్పందించారు. తమ స్నేహితుడు లేకపోయినా, ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు.ఇందులో భాగంగా సోమవారం తమ వంతు సహాయంగా రూ. 30,000లను సేకరించి మృతుడి కుటుంబసభ్యుల పేరిట పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, తమ స్నేహితుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.తమ చిన్ననాటి స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. వారి ఈ చర్య నేటి యువతకు ఆదర్శమని కొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగంపల్లి బాలరాజు, నలుసాని భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యకు పరిష్కారం చూపండి



**వాస్తవం : జూబ్లీహిల్స్**

రోడ్లపై ఉండే గుంతలో బురద నీరు చేరడం వర్షాకాలంలో సర్వసాధారమైనప్పటికీ అది తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓయూ కాలనీ (డివిజన్ ) వెస్టన్ ప్లాజా ఎదురు సందులో ఉన్న రోడ్డు గుంత బురద నీటి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని స్థానికులు అంటున్నారు. గత రెండు నెలలుగా ఈ రోడ్డులో ఉన్న బురదని తీసివేయాలని, వర్షపు నీరు సాఫీగా డ్రైనేజీ వ్యవస్థలకు కలపాలని స్థానికులు అధికారులకి విన్నవించినప్పటికీ సమస్యపై వారు స్పందించలేదని అంటున్నారు. ద్విచక్ర వాహనాలు బురద నీటిలో పడి ప్రమాదాల గురి అయిన సందర్భాలు ఉన్నాయని స్థానికులు పేర్కొన్నారు. గుంతల్లో రోజుల తరబడి నిలిచిన మురుగునీరు దోమల ఉత్పత్తి కేంద్రంగా మారి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్య అవకాశముంది అని అంటున్నారు గత రెండు రోజుల కిందట అధికారులు కిందిస్థాయి సిబ్బంది చే బురద ఉన్న మట్టిని(మట్టి కుప్పలు) తీసుకు వెళ్లారు. బురద నీరు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక అలాగే నిలిచిపోయింది. సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు స్థానికరాలు లక్ష్మి.

# రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలి

**పౌరహక్కుల సంఘం నేతల డిమాండ్**
**కరపత్రం, వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**వాస్తవం : కరీంనగర్**

రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలని రాజకీయ ఖైదీల విడుదల ఐక్య వేదిక ఆధ్వర్యంలో29 ఆగస్టు 2026 శనివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు హైదరాబాద్ లో ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నా కు సంబంధించిన వాల్ పోస్టర్ కరపత్రంను కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ గీత భవన్ చౌరస్తాలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ నాయకులు ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రజాస్వామిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రాజ్యాంగం కల్పించిన సంక్షేమ విధానాలను విస్మరిస్తూ, కొనసాగిస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తారని అన్నారు.దేశంలో ఎనిమిది దశాబ్దాలుగా ప్రజల జీవించే హక్కు, జీవనోపాధి హక్కుల కోసం బలమైన పోరాటాలకు ప్రధానంగా అడవులు, అడవి చుట్టూ ఉన్న మైదాన ప్రాంతాలు కేంద్రంగా మారాయని,నిర్దిష్ట రాజకీయ దృక్పథంతోనే ఉద్యమాలు కొనసాగుతూ లక్షలాది ఆదివాసీలు 'జల్, జంగల్, జమీన్, ఆత్మ గౌరవం' కోసం పోరాడుతున్నారని తెలిపారు. ఉద్యమాలపై తీవ్రమైన అణచివేత నిరంతరాయంగా కొనసాగుతుందని, దేశ వ్యాప్తంగా, తెలంగాణ రాష్ట్రంలోనూ ఎంతో మంది మావోయిస్టులనే ఆరోపణలతో జైళ్ళలో మగ్గుతున్నారని. కొందరు ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగానే ఉంటున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్రాల డీజీపీలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, మహారాష్ట్రలలో మావోయిస్టు ఉద్యమం మిగలలేదని, ముగిసిపోయిందని ప్రకటించారు. అలాంటి స్థితిలో గత ఏడాది కాలంగా ఉద్యమం వీడి బయటకు వచ్చిన వందలాది మంది మావోయిస్టు నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం కేసులు తీసివేయకపోయినా అరెస్టు చేయకుండా ఇళ్లకు పంపించివేసింది. కానీ ఆ మావోయిస్టు ఉద్యమానికి సహకరించారనే కారణంతో, లేదా ఉద్యమంలో పని చేశారనే కారణంతో వందలాది సాధారణ కార్యకర్తలు మాత్రం విచారణ ఖైదీలుగా ఏళ్ళ తరబడి జైళ్ళలో మగ్గుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మావోయిస్టు ఉద్యమం ముగిసిందని పార్లమెంటులో హోం మంత్రి ప్రకటన చేసిన నేపథ్యంలో ఇప్పుడు జైళ్ళలో ఉన్న వారిని కేసులన్నింటినీ రద్దు చేసి వెంటనే విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయ ఖైదీలు అందరిని విడుదల చేయాలని,జైళ్లలో నిర్బంధించిన ఆదివాసులపై పెట్టిన కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని, ప్రజా సంఘాల నాయకులు, మేధావులపై పెట్టిన అక్రమ ఊపా కేసులు ఎత్తివేయాలని, తెలంగాణ ఉద్యమకారులపై, ముస్లిం మైనారిటీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, ఊపా చట్టాన్ని, ఎన్ ఐఏ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో నిర్వహించే ధర్నాకు పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారని,. వక్తలుగా రాజకీయ ఖైదీల విడుదల ఐక్యవేదిక కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్,ప్రొ॥ మాడభూషి శ్రీధర్,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సీపీఎం కార్యధర్శి జాన్ వెస్లి, సీపీఐ ఎంఎల్ కార్యదర్శి, సాధినేని వెంకటేశ్వరరావు న్యూడెమోక్రసీ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, విమలక్క,సంధ్య, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి,ఉపాధ్యక్షుడు నార వినోద్ బండి శంకర్ గౌడ్,ప్రజాసంఘాల నాయకులం శంకర్,బండి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ధర్మపురిలో 5,407 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**వాస్తవం : ధర్మపురి::** పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని 8 రేషన్ షాపుల పరిధిలో మొత్తం 5,407 నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్క కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులు పొందడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి వారికి మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆహార భద్రత, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.



# వేలాల ఒగ్గు పూజారికి ప్రతిష్టాత్మక పురస్కారం



**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండలం వేలాల మల్లన్న స్వామి ఆలయ ఒగ్గు పూజారి చిర్ల గట్టయ్యకు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. తెలంగాణ సాంప్రదాయ జానపద కళారూపమైన 'ఒగ్గు కథ' సంరక్షణకు విశేష కృషి చేస్తున్నందుకు గాను ఆయనకు ఈ పురస్కారాన్ని అందించారు. సెంటర్ ఫర్ ఫోక్ కల్చర్ స్టడీస్, యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్, మరియు జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ మీడియా ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఒగ్గు కథ - 2025' గౌరవ పురస్కారాన్ని ఆయనకు ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని పూజారి చిర్ల గట్టయ్యను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సాంప్రదాయ కళలను కాపాడుకోవడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధతను పలువురు అభినందించారు.

## లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఇట్టేది రాజు



**వాస్తవం : ధర్మపురి :** ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధానానికి జగిత్యాల జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఇట్టేది రాజు (శేఖర్ రెడ్డి) విచ్చేసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. మంగళవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా ముందుగానే సోమవారం రోజు వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్ధించి పూజ చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మపురి బిజెపి ఎం డోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ కాలకోట రాజేష్, ధర్మపురి టౌన్ కన్వీనర్ కొత్తపల్లి కిషన్,సుంకు మధుసూదన్ దివిటీ శ్రీకాంత్, బీజేపీ టౌన్ కార్యదర్శి ఠాకూర్ రాకేష్,బీజేవైఎం నాయకులు సంధావేణి సతీష్,పూధరి పవన్,మామిడిపల్లి రంజిత్, నాయకులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

**ఐదు చోరీ కేసులు పరిష్కారం**
**బంగారు నగలు, వెండి, మువ్వల హారం, ల్యాప్‌టాప్ స్వాధీనం**
**టౌన్ సి ఐ కరుణాకర్**



**వాస్తవం : జగిత్యాల, ఆగస్టు 24**

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గత కొద్ది రోజుల క్రితం జరిగిన దొంగతనాలకు సంబంధించి నమోదైన ఐదు కేసుల్లో నిందితుడిగా ఉన్న అంతర్జిల్లా దొంగను అరెస్ట్ చేసినట్లు టౌన్ సి ఐ కరుణాకర్ తెలిపారు. సోమవారం ఆయన మీడియా తో మాట్లాడారు. మెట్‌పెల్లికి చెందిన షేక్ సలీం అలియాస్ ఉస్మాన్ను విద్యానగర్ బైపాస్ రోడ్ టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. అనంతరం పంచుల సమక్షంలో నిందితుడిని విచారించగా, జగిత్యాల పట్టణ పరిధిలో జరిగిన పలు దొంగతనాలకు తానే పాల్పడినట్లు అంగీకరించాడన్నారు.నిందితుడి వద్ద నుండి దొంగతనానికి సంబంధించిన 23 గ్రాముల బంగారు నగలు, 50 గ్రాముల వెండి, మువ్వల హారం, ఒక ల్యాప్‌టాప్ లను పోలీసులు రికవరీ చేశారన్నారు.నిందితుడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, తదుపరి చట్టపరమైన చర్యల్లో భాగంగా రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.ఈ కేసుల ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ ఎం. సుప్రియ మరియు పోలీస్ సిబ్బందిని పట్టణ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ అభినందించారు. అలాగే ప్రజలు తమ ఇళ్లలో విలువైన వస్తువులు భద్రపరచుకునే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు, వ్యవహారాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని జగిత్యాల టౌన్ పోలీసులు కోరారు.

## రోడ్డు ప్రమాద స్థలాన్ని
# పరిశీలించిన జిల్లా ఎస్పీ





**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీమహేష్ బి. గితే అధికారులతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ప్రమాదం ఎలా జరిగింది, రహదారి పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులను అడిగి తెలుసుకుని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం వల్ల, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట వేములవాడ డిఎస్పీ ఎ శ్రీనివాసులు, సిఐ కట్ల రవీందర్, ఎస్ ఐ జిల్లెల్ల రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పిల్లలకు చదువుపై ఏకాగ్రత పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

**మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**పిల్లల ఆరోగ్యం, శారీరక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచేందుకు అల్పాహార పథకం**

**సుమారు రూ.7.5 కోట్ల సింగరేణి సీఎస్ఆర్ నిధులతో ఆధునిక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు**

**గంటలో 10 వేల ఇడ్లీలు, 3 వేల దోసెలు, 5,600 పూరీలు తయారు చేసే సామర్థ్యం**

**వాస్తవం : మంథని**

పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదని, ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి వారి ఆరోగ్యం, శారీరక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథనిలో సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో తయారు చేసిన అల్పాహారాన్ని విద్యార్థులతో కలిసి మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 2011లో హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రుల్లోని రోగుల సహాయకులకు ఆహారం అందించే కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ కార్యక్రమం అమలు అవుతోందన్నారు. హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద 10 మైళ్ల పరిధిలో ఒక్కరు కూడా ఆకలితో ఉండకూడదనే సందేశం తెలంగాణ ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలిచిందని మంత్రి తెలిపారు. హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌తో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆహార భద్రత కల్పించే కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో తొలుత కొడంగల్ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఈ పథకం అమలుతో కొడంగల్ నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థుల హాజరు 21 శాతం పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కొడంగల్‌తో పాటు మధిరలో కూడా అల్పాహార పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన సూచనల మేరకు సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో మంథనిలో ఆధునిక యంత్రాలతో ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఇక్కడ గంటలో 10 వేల ఇడ్లీలు, 3 వేల దోసెలు, 5,600 పూరీలు తయారు చేసే సామర్థ్యం ఉందన్నారు. విద్యార్థులకు ప్రతి రోజూ విభిన్న రకాల అల్పాహారం అందించేలా ప్రత్యేక మెనూను రూపొందించామని మంత్రి తెలిపారు. వారానికి కనీసం మూడు సార్లు విద్యార్థులకు పాలు అందించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని అన్నారు. పిల్లలకు ప్రతిరోజూ ఒకే రకమైన ఆహారం కాకుండా వివిధ రకాల టిఫిన్లను అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న మంత్రి, వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఒక విద్యార్థిని గతంలో ఆహారం లేకుండానే పాఠశాలకు హాజరయ్యే పరిస్థితి ఉండేదని తన కష్టాలను మంత్రితో పంచుకుంది. ఇలాంటి పరిస్థితులను విద్యార్థులు ఇకపై ఎదుర్కోకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు చదువుపై మరింత ఏకాగ్రత సాధించడంతో పాటు మంచి ఆరోగ్యం, శారీరక ఎదుగుదల పొందుతారని మంత్రి అన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అల్పాహార పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు జిల్లాలో విద్యా శాఖకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన అధ్యయనాల ప్రకారం విద్యాశాఖకు సంబంధించిన వివిధ కార్యక్రమాల అమలులో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి సారించి కొత్త ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు. తాజాగా ప్రారంభించిన అల్పాహార పథకం ద్వారా విద్యార్థుల ఆరో గ్యం, హాజరు, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు చేస్తున్న మంచి పనికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇటీవల రావగుండం ప్రాంతానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు ఫిన్‌లాండ్‌లో శిక్షణా కార్యక్రమానికి ఎంపికయ్యారని, భవిష్య త్తులో మరింత మంది ఉపాధ్యాయులు విదే శాల్లో శిక్షణ పొందేలా అవకాశాలు కల్పిస్తు న్నామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వస తుల అభివృద్ధితో పాటు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం, నాణ్యమై న విద్య ఉచితంగా అందుతున్నందున తల్లిదం డ్రులు ఎలాంటి సందేహాలు లేకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్ట పునాది వేయడమే లక్ష్యంగా విద్యాశాఖ అధికా రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచే యాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్ర మంలో మంథని ఆర్డీవో సురేష్, మంథని మున్సిపల్ చైర్మన్ వి. శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆర్ జి.3.జి యం, తహసిల్దార్ ఆరిపోద్దిన్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వాస్తవం : వరంగల్ ఆగస్టు 24**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం తో చర్చించారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో చేపట్టాల్సిన కీలక అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు, పెండింగ్ సమస్యల పరిష్కారం, నిధుల మంజూరు అంశాలను ఎంపీ కడియం కావ్య సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలుపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించి సహకారం అందించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రెండు నియోజక వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నట్లు తెలిపారు.




## దైవ కార్యానికి దాతృత్వ హస్తం అందించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**జిన్నారంలో పోచమ్మ దేవాలయం నిర్మాణానికి రూ.12 లక్షల భారీ విరాళం**

**నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు**

**పటాన్చెరు, ఆగష్టు 24(వాస్తవం):**

ఒక వైపు ప్రజాసేవలో.. మరో వైపు భక్తి సేవలో తనదైన ముద్రను చాటుతున్నారు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా పరమతసహనం పెంపొందిస్తూ.. సొంత నిధులతో గుడులు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెం పొందిస్తున్నారు. తాజాగా.. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో మాల సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి 12 లక్షల రూపాయల భారీ విరాళం అందించి తన దైవభక్తిని మరోమారు చాటుకున్నారు. సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి ఆలయ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి.. ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. ఈనెల 30న నిర్వహించ తలపెట్టిన ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భక్తి ప్రపత్తులతో నిర్వహిం చాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దైవభక్తి, ఆధ్యాత్మి కతతో పాటు ప్రజాసేవను తన బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా.. ప్రజలను ఐక్యం చేసే సామాజిక వేదికలని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సొంత నిధులతో నియోజకవర్గం వ్యాప్తంగా 200 లకు పైగా దేవాలయాలు, మసీదులు, ఆశిర్ఖానాలు, చర్చీలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరంతరం ఆధ్యాత్మికతను ప్రోత్సహించడంతో పాటు ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్ సేవా కార్యక్రమాలు ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Editor : MANASANI KRISHNA REDDY

# పెట్టుబడుల కోసమే అమెరికాకు అనుమతివ్వకుండా కేంద్రం కుట్ర



వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకానమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిందని ఆరోపించారు.

### కొండా సురేఖ అంశం క్రమశిక్షణ కమిటీ పరిశీలిస్తుంది : సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 24:** మంత్రి కొండా సురేఖ అంశం క్రమ శిక్షణ కమిటీ పరిశీలిస్తుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ నిర్ణయాన్ని అందరూ అంగీకరించాల్సిందేనని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కొండా సురేఖ అంశంపై స్పందించారు. అధిష్ఠానం నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని పేర్కొన్నారు. అంతర్గత వ్యవహారాలపై మాట్లాడనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఊహాజనిత కథనాలపై స్పందించనని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు.

- నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే
- కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారు
- విదేశాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం
- నాది చాటుమాటు పర్యటన కాదు..
- తెలంగాణ అంటే చిన్నచూపు..
- మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారు
- దేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరించడం లేదు
- గుజరాత్ నేతలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- గుజరాత్ ఆధిపత్యానికి ఇదే నిదర్శనం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24:**

వికసిత్ భారత్ 2047లో భాగం గా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకా నమీ తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభి వృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొన్నారు. పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పిం చామని వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిందని ఆరోపించారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు. టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి ఆ స్థాయి లేదంటూ వ్యాఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం గతంలోనూ విదేశీ పర్యటనకు వెళ్లామని వివరించారు. ఢిల్లీలో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు. 'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలో ప్రఖ్యాత యూనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చింది. ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను ఎందుకు తిరస్కరించారు? గుజరాత్ సీఎంకి అమెరికా, కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే. తిరస్కరణకు రాజకీయ కారణాలు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారని.. దేశానికి ప్రధాన మంత్రిగా వ్యవహరించడం లేదని సీఎం విమర్శించారు. గుజరాత్ నేతలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. గుజరాత్ ఆధిపత్యానికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవుపలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరంలేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## వరంగల్‌లో అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

-రూ.12 లక్షల చోరీ సొత్తు స్వాధీనం
-మిల్స్ కాలనీ, సీసీఎస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్



**వాస్తవం : వరంగల్ ఆగస్టు 24**

వరంగల్ కమిషనరేట్ పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను మిల్స్ కాలనీ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా సోమవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.12 లక్షల విలువైన 70.19 గ్రాముల బంగారు ఆభరణాలు, 527.9 గ్రాముల వెండి, రూ.29,875 నగదు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేయగా ఈ కేసులో కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు: ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల (27), పెద్దపల్లి జిల్లా, ప్రస్తుతం మహారాష్ట్ర చంద్రపూర్ నివాసి. తాళం వేసి ఉన్న ఇళ్లను పగటిపూట గుర్తించి రాత్రి చోరీలకు పాల్పడేవాడు. ఇదే తరహాలో 2024, 2025లో మహారాష్ట్రలో నాలుగు చోరీలు చేసి జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చిన తర్వాత మళ్లీ ఈ ఏడాది మిల్స్ కాలనీ పరిధిలోని శివనగర్, ఎస్ఆర్ఆర్ నగర్‌లో చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. నిందితుడిని వరంగల్ రైల్వే స్టేషన్ లో అరెస్టు చేశారు. నిందితుడిని పట్టుకున్న సీసీఎస్ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ, మిల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్ స్వామి, ఎస్ఐ మహేష్, ఏఏఓ సల్మాన్ పాషా మరియు సిబ్బందిని సీపీ అభినందించారు.

## ఏడో రోజూ కొనసాగిన నిరసన

-నల్ల బ్యాడ్జీలు, ప్లకార్డులతో పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు పిలుపు




**వాస్తవం : వరంగల్ ఆగస్టు 24**

తెలంగాణ పాలిటెక్నిక్ జేఏసీ (టిపి – జేఏసీ) పిలుపు మేరకు, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను శక్తిలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ.. హనుమకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద టిపి – జేఏసీ వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడో రోజు నిరసన కొనసాగింది. సోమవారం లంచ్ విరామ సమయంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. "పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి శక్తి లో విలీనాన్ని నిలిపివేయాలి" అంటూ నినాదాలు చేశారు. పాలిటెక్నిక్ విద్య అనేది కేవలం నైపుణ్య శిక్షణా కేంద్రం కాదని, ఇంజినీరింగ్ విద్యలో కీలకమైన అకడమిక్ వ్యవస్థ అని, ముఖ్యంగా గ్రామీణ, పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత ఇంజినీరింగ్‌కు ఇది ముఖ్యమైన మార్గమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, డిమాండ్లు పరిష్కరించే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# జురెల్ సౌ.. భారత్ పాంచ్ సౌ

### మెరిసిన ధ్రువ్,పంత్
### తొలి ఇన్నింగ్స్ 503/9 డిక్లేర్డ్
### రెండో టెస్టులో గిల్‌సేన జోరు

**కొలంబో:** భారత యువ వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (177 బంతుల్లో 115 నాటౌట్) తన సత్తా, ఫామ్‌పై ఉన్న అనుమానాలను పటాపంచలు చేశాడు. సిరీస్‌కు ముందు ఫామ్ లేమితో ఇబ్బంది పడి తుది జట్టులో చోటు ప్రశ్నార్థకంగా మార్చుకున్న జురెల్ ప్రశాంతంగా.. ప్రభావవంతంగా ఆడుతూ రెండో టెస్టులో అద్భుత శతకం కొట్టి టీమ్ మేనేజ్‌మెంట్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. అతని క్లాసిక్ ఇన్నింగ్స్‌తో కొలంబో టెస్టును భారత్ శాసించే స్థితిలో నిలిచింది. రిషబ్ పంత్ (89 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 63) కూడా ఫిఫ్టీతో మెప్పించడంతో తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 138 ఓవర్లలో 503/9 భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. వర్షం అంతరాయం కారణంగా దాదాపు సగం రోజు ఆట తుడిచిపెట్టుకోపోయిన సోమవారం చివరకు తొలి ఇన్నింగ్స్‌లో లంక 3 ఓవర్లలో 8/2తో నిలిచింది. స్లిప్‌లో జైస్వాల్ పట్టిన చురుకైన క్యాచ్‌తో ఓపెనర్ లాహిరు ఉదార (1)ను ప్రసిద్ధ్ కృష్ణ పెవిలియన్ చేర్చగా, నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన ప్రభాత్ (2)ను స్పిన్నర్ సుతార్ ఎల్బీ చేశాడు. కమిల్ మిషార (5 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. చేతిలో మరో 8 వికెట్లున్న లంక భారత్ స్కోరుకు ఇంకా 495 రన్స్ దూరంలో ఉంది. మన బౌలర్లు ఇదే జోరు కొనసాగించి మూడో రోజు ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే ఆలౌట్ చేస్తే మ్యాచ్ పూర్తిగా చేతుల్లోకి వచ్చేస్తుంది. తొలి టెస్టులో అర్ధ శతకంతో ఆత్మవిశ్వాసం ప్రోది చేసుకున్న జురెల్ కొలంబోలో మరింత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశాడు. రిస్క్ లేకుండా పరుగులు రాబడుతూ.. పరిస్థితిని అర్థం చేసుకొని ఆడుతూ తన కెరీర్‌ను నిలబెట్టే సెంచరీతో ఆకట్టుకున్నాడు. ఆట ఆరంభంలోనే ఓవర్‌నైట్ బ్యాటర్ సారాంశ్ జైన్ (6)ను అసిత ఫెర్నాండో ఔట్ చేయడంతో లంక పుంజుకునేలా కనిపించింది. కానీ, ఆతిథ్య జట్టుకు జురెల్ ఆ చాన్స్ ఇవ్వలేదు. తొలి రోజు 3 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ అయి తిరిగి బ్యాటింగ్‌కు దిగిన సీనియర్ కీపర్ పంత్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. పరిస్థితిని అర్థం చేసుకొని తొలుత పంత్‌కు ఎక్కువ స్ట్రయిక్ ఇచ్చాడు. దాదాపు రెండు గంటల పాటు కాన్ఫిడెంట్‌గా బ్యాటింగ్ చేసిన పంత్.. లంక పేసర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. అసిత, కుమార బాడీలైన్ బౌన్సర్లతో ఇబ్బంది పెట్టారు. ఓ బంతి పంత్ భుజానికి కూడా తగిలింది. కుమార బౌలింగ్‌లో హూక్ షాట్‌తో ఫైన్ లెగ్ మీదుగా సిక్స్ కొట్టిన రిషబ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. క్రీజులో ఉన్నంతసేపు మంచి షాట్లతో అలరించిన అతను.. స్పిన్నర్ నువంతా బౌలింగ్‌లో ఫోర్‌తో ఫిఫ్టీ (81 బంతుల్లో) పూర్తి చేసిన తర్వాత ప్రభాత్ ఓవర్లో సిక్స్ కొట్టాడు. మరోవైపు చక్కగా స్ట్రయిక్ రొటేషన్ చేసిన జురెల్.. ప్రభాత్ బౌలింగ్‌లో ఫోర్‌తో అర్ధ శతకం (97 బంతుల్లో) అందుకున్నాడు. ఫలితంగా భారత్ 419/6తో తొలి సెషన్ ముగించింది. లంచ్ బ్రేక్ నుంచి వచ్చిన వెంటనే లంక ఈ జోడీని విడదీసింది. నువంతా బౌలింగ్‌లో లాఫ్టెడ్ షాట్‌కు ట్రై చేసిన పంత్.. ఉదారకు సింపుల్ క్యాచ్ ఇవ్వడంతో ఏడో వికెట్‌కు 112 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక్కడి నుంచి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే బాధ్యత 12 టెస్టుల అనుభవం ఉన్న జురెల్‌పై పడింది. అయితే చివరి వరుస బ్యాటర్లతో కలిసి అతను ఓ వెటరన్ ఆటగాడి మాదిరిగా పరుగులు జోడించాడు. మానవ్ సుతార్ (51 బంతుల్లో 18)తో ఎనిమిదో వికెట్‌కు 39, సిరాజ్ (29 బంతుల్లో 3)తో తొమ్మిదో వికెట్‌కు 31 రన్స్ జోడించాడు. ఎంతో ఓపికగా క్రీజులో నిలిచిన జురెల్ ఎక్కువగా బ్యాక్ ఫుట్‌పై ఆడుతూ.. చెత్త బంతులకు మాత్రమే షాట్లు కొట్టాడు. తను 95 పరుగుల వద్ద ఉన్నప్పుడు వర్షంతో ఆటకు చాలాసేపు అంతరాయం కలిగింది. ఆట తిరిగి మొదలైన తర్వాత అసిత బౌలింగ్‌లో సింగిల్ తీసి శతకం పూర్తి చేసుకున్నాడు. హెల్మెట్ తీసి తన తన ఎడమ చేయి కండపై హిందీలో 'జై జవాన్, జై కిసాన్' అని రాసున్న టాటూనూ డ్రెస్సింగ్ రూమ్‌లోని టీమ్‌మేట్స్‌కు చూపిస్తూ సంబరాలు చేసుకున్నాడు. సెంచరీ దాటిన వెంటనే గేరు మార్చిన అతను అసిత బౌలింగ్‌లో లాంగాఫ్, స్కేర్ లెగ్ మీదుగా సిక్సర్లు కొట్టాడు. స్కోరు 500 దాటిన వెంటనే గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. 2 టెస్టుల్లో జురెల్‌కు ఇది రెండో శతకం. గతేడాది అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌పై తొలి సెంచరీ సాధించాడు.





